

## పరిస్థితుల్లో మార్పు

మన దేశంలో రెండున్నర కోట్ల ఇళ్ళ కొరత ఉంది. వ్యవసాయం తర్వాత ఎక్కువమంది ఆధారపడేది నిర్మాణ రంగం మీదే. ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ సుమారు 280 పరిశ్రమలు దీనిపై ఆధారపడ్డాయి. ప్రభుత్వాలకు ఎక్కువగా ఆదాయం వచ్చేది ఈ రంగం నుంచే. ఇన్నిన్ని సానుకూలాంశాలకు ప్రస్తుత పరిస్థితులు తోడవ్వటంతో స్థిరాస్తి రంగానికి మళ్లీ గిరాకీ పెరుగుతుంది.

నిన్నటిదాకా ఫ్లాట్లు కొన్నవారంతా.. నెలసరి వాయిదాలు చెల్లించటానికి వెనకా ముందు ఆలోచించేవారు. పరిస్థితులు మారటంతో చెల్లింపులు జరపటానికి ముందుకొస్తున్నారు. స్థలాల ధరలు తగ్గుతాయని వేచి చూసినవారంతా.. ఇక తగ్గవన్న నిర్ధారణకు వచ్చేశారు. ఫలితంగా త్వరలో కొనుగోళ్లు పెరగటానికి అవకాశముంది. ఔటర్ రింగ్‌రోడ్డు పూర్తయితే విదేశాల మాదిరి నగరం అభివృద్ధి చెందటం ఖాయమనిపిస్తోంది.

— ఇంద్రసేనారెడ్డి, పార్ట్‌నర్, గిరిధారి కన్‌స్ట్రక్షన్స్